కుటుంబ సభ్యులతో కలిసి రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకుంటున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత

రాజన్న క్షేత్రం.. భక్తజన సంద్రం

వేములవాడ టౌన్, జనవరి21: మేడారం జాతర సమీపిస్తున్నందున వేములవాడ రాజన్న ఆలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది. వేకువజాము నుంచే భక్తులు పవిత్ర ధర్మగుండంలో స్నానాలు ఆచరించి, రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకున్నారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకుని, బెల్లాన్ని పంచిపెట్టారు. గంటల తరబడి క్యూలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని దాదాపు 35వేలకు పైగా భక్తులు దర్శించుకోగా, రాజన్నకు సుమారు ₹22లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు వెల్లడించారు. అలాగే స్వామివారిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించగా, పర్యవేక్షకుడు తిరుపతిరావు వారికి స్వామివారి ప్రసాదం అందించారు. ఇక్కడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, పట్టణ సీఐ కరుణాకర్, ప్రొటోకాల్ పర్యవేక్షకుడు సిరిగిరి శ్రీరాములు, ఇన్స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, తదితరులు ఉన్నారు.

రాజన్న ఆలయ ఆవరణలో భక్తులు

బాధిత కుటుంబానికి సాయం

బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న విద్యార్థులు

కోనరావుపేట, జనవరి 21: కొండాపూర్‌లో పిట్టల రమేశ్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను అతడి పూర్వ విద్యార్థులు పరామర్శించారు. వారికి వంతుగా రూ.33 వేలు, 50కిలోల బియ్యం అందించారు. ఇక్కడ శ్రీనివాస్, వెంకటేశ్, ప్రశాంత్, దీపు, నరేశ్, విజయ, స్రవంతి, సుమలత ఉన్నారు.

పత్తి రేటు డమాల్

- సీసీఐ మద్దతు ధర క్వింటాల్‌కు ₹6920
- పల్లెల్లో ₹6500కే కొంటున్న ప్రైవేట్ వ్యాపారులు
- దిగాలు చెందుతున్న రైతులు

సీసీఐకి తరలించేందుకు ట్రాక్టర్‌లో లోడ్ చేసిన పత్తి

కోనరావుపేట, జనవరి 21: పత్తి పంట వేసిన రైతన్నకు ఈ ఏడాది కన్నీరే మిగిలింది. ఓ వైపు వాతావరణం అనుకూలించక ఆశించిన స్థాయిలో దిగుబడి రాలేదు. మరోవైపు రోజురోజుకూ మార్కెట్‌లో ధర పడిపోతున్నది. దీంతో గిట్టుబాటు ధర లభించక పత్తి రైతు దిగాలు చెందుతున్నారు. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది ఆది నుంచే పత్తి తక్కువ ధర పలుకుతున్నది. అక్టోబర్‌లో క్వింటాల్ పత్తి ధర అత్యధికంగా ₹7,200 పలుకగా, ఆ తర్వాత సీసీఐ క్వింటాల్‌కు ₹7,020 నిర్ణయించింది. ఈ ధరకే మార్కెట్‌లో విక్రయించేందుకు అందుబాటులో ఉన్న జిన్నింగ్ మిల్లుల వద్ద వెసులుబాటు కల్పించింది. ఈ క్రమంలో కోనరావుపేట మండలంలోని సుద్దాల, వేములవాడ రూరల్ మండలంలోని సంకెపల్లి, నాంపెల్లి గ్రామాల్లోని పత్తి జిన్నింగ్ మిల్లులకు రైతులు నేరుగా ట్రాక్టర్‌లో పత్తిని తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. అయితే అక్కడ తేమశాతం ఎక్కువ ఉందని, నాణ్యతలేదంటూ కొర్రీలు పెట్టి మద్దతు ధర కంటే తక్కువకే కొంటున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. గతేడాది పత్తి ధర అత్యధికంగా ₹9,500 వరకు పలుకగా, ఈసారి ₹7,020 నుంచి ₹6,920 కి పడిపోయింది. ఈ క్రమంలో పల్లెల్లో ప్రైవేట్ వ్యాపారులు మద్దతు ధర కంటే తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారు. ఎగుమతి ఖర్చులు రైతులకు వేస్తూ క్వింటాల్‌కు ₹6,500 కొంటున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తికి తగిన డిమాండ్ లేకపోవడంతో ధర కూడా పడిపోయిందని వ్యాపారులు చెబుతున్నారు.

నాణ్యమైన కరెంట్ అందిస్తాం

- సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్
- జగ్గారావుపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

జగ్గారావుపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న సెస్ డైరెక్టర్ సుధాకర్

బోయినపల్లి, జనవరి 21: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమని సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ పేర్కొన్నారు. జగ్గారావుపల్లిలో లోవోల్టేజీ సమస్య ఉన్నదని రైతులు, గృహ వినియోగదారులు విన్నవించగా, రెండు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులకు ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇక్కడ సెస్ ఏఈ ప్రశాంత్, లైన్ ఇన్స్పెక్టర్ లచ్చయ్య, అసిస్టెంట్ హెల్పర్ శ్రీకాంత్, సెస్ గ్రామ ప్రతినిధులు రవి, మల్లయ్య ఉన్నారు.

'చెకుముకి' సంబురాలు

ఇల్లంతకుంట, జనవరి 21: మండలంలో ఈ నెల 22 నుంచి ఫిబ్రవరి 11 వరకు చెకుముకి సంబురాలు నిర్వహించనున్నట్లు మండల జనవిజ్ఞాన వేదిక బాధ్యులు మహేశ్‌చంద్ర, అనిల్, నిషాని మహేందర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా శాఖ అధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీల్లో 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు అవకాశం ఉందని తెలిపారు. ఫిబ్రవరి 11 వరకు పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సద్వినియోగం చేసుకోవాలి

వేములవాడ, జనవరి21: సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ పట్టణాధ్యక్షుడు, కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు కోరారు. వికసిత్ సంకల్ప్ యాత్రలో భాగంగా ఆదివారం పట్టణంలోని తెలంగాణచౌక్‌లో ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రధాని మోదీ సందేశాన్ని వినిపించారు. ఇక్కడ కౌన్సిలర్ అన్నారం ఉమ, ఎల్‌డీఎం మల్లికార్జున్‌రావు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్‌కుమార్, గోపాల్, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

గీతానగర్‌లో ఓటరు నమోదు, సవరణను కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి పరిశీలిస్తున్న ఎలక్ట్రోరోరల్ పరిశీలకురాలు దేవసేన

ఓటు హక్కు విలువైన ఆయుధం

- ప్రతి పౌరుడూ వినియోగించుకోవాలి
- రాష్ట్ర ఎలక్టోరల్ పరిశీలకురాలు దేవసేన

రాజన్న సిరిసిల్ల, జనవరి 21 (నమస్తే తెలంగాణ): ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైన ఆయుధమని, ప్రతి పౌరుడూ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాష్ట్ర ఎలక్టోరల్ పరిశీలకురాలు దేవసేన పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని గీతానగర్‌లో ప్రభుత్వ పాఠశాలలో 112, 113 బూత్‌లో బీఎల్‌వోల ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాన్ని కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి పరిశీలించారు. ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకున్న యువతీయువకుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పొటో ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించడం కోసం భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రత్యేక సంక్షిప్త, పునరీక్షణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. జనవరి 2024నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ యువకులను ఓటరు జాబితాలో నమోదు చేయించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ బూత్ పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు? స్పెషల్ క్యాంపెయిన్ డేలో భాగంగా ఎంత మంది నుంచి కొత్త ఓటరు నమోదు, సవరణల దరఖాస్తులు స్వీకరించారు? చనిపోయిన వారి పేర్లు జాబితా నుంచి తొలగించారా? అనే వివరాలు బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదు, సవరణలు తొలగింపుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన 6, 7, 8 దరఖాస్తు ఫారాలు బూత్ స్థాయి అధికారుల వద్ద ఉన్నాయా.. లేదా? అనే విషయంపై ఆరా తీశారు. ఆరోగ్యకరమైన ఓటరు జాబితా రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేసేందుకు క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులు కృషి చేయాలని సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమాన్ని జిల్లాలోని 547బూలింగ్ బూత్‌లల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తప్పులు లేకుండా ఓటరు జాబితా సిద్ధం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. వారి వెంట అదనపు కలెక్టర్ గౌతమి పూజారి, ఆర్డీవో ఆనంద్‌కుమార్, తహసీల్దార్ షరీఫ్ మొహినొద్దీన్, విజయభాస్కర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఓటరు నమోదుకు 1,151 దరఖాస్తులు

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓటరు నమోదును పరిశీలిస్తున్న ఆర్డీవో మధుసూదన్

వేములవాడ, జనవరి 21: వేములవాడ నియోజకవర్గంలో రెండు రోజులుగా చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఆదివారంతో ముగియగా, నూతనంగా 1,151 మంది దరఖాస్తు చేసుకున్నారని వేములవాడ ఆర్డీవో మధుసూదన్ తెలిపారు. ఆదివారం పలు పోలింగ్‌స్టేషన్లలో ప్రత్యేక ఓటరు నమోదును ఆయన పరిశీలించి మాట్లాడారు. శని, ఆదివారాలు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని వేములవాడ నియోజకవర్గంలోని 260పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించామని తెలిపారు. సవరణల కోసం 406మంది అప్లై చేసుకున్నారన్నారు. ఆయన వెంట తహసీల్దార్ మహేశ్ ఉన్నారు.

మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా తిరుపతి

ఇల్లంతకుంట, జనవరి 21: మండల మూన్నూరు కాపు సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించగా, కందికట్కూర్ గ్రామానికి చెందిన యాస తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా అవారు బాలయ్య, ఉపాధ్యక్షులుగా కూన నరేశ్, బొప్ప శ్రీనివాస్, పుట్ట కుమార్, కొలుపుల రవి, క్యాషియర్‌గా ఆరె మల్లయ్య, ప్రచార కార్యదర్శిగా బొల్లం పరశురాంతోపాటు సభ్యులను ఎన్నుకున్నారు. సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేసిస్తానని అధ్యక్షుడు తిరుపతి తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

EDUCATION

★ Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కాషాయ జెండాల పంపిణీ

రుద్రంగిలో కాషాయ జెండాలను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ, నాయకులు

రుద్రంగి, జనవరి 21: అయోధ్యలో రామ్ లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో అందించిన కాషాయ ధ్వజం జెండాలను జడ్పీటీసీ గట్ల మీనయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు ఆదివారం రుద్రంగిలో ఇంటింటికీ పంపిణీ చేశారు. అయోధ్య రామ మందిరంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ప్రతి ఇంటిపై శ్రీరాముడి కాషాయ ధ్వజం జెండాలను ఎగురవేయాలని, అనంతరం అక్షింతలను ఆశీర్వచనంగా తీసుకోవాలని సూచించారు. ప్రాణప్రతిష్ఠ జరిగే సమయంలో రుద్రంగిలోని హనుమాన్ ఆలయంలో భజన, ప్రత్యేక పూజలు, అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. ఇక్కడ నాయకులు మాడిశెట్టి అభిలాష్, నంద్యాడపు వెంకటేశ్, మాడిశెట్టి ఆనందం, యాదయ్య, గంగాధర్, మంచె రమేశ్ ఉన్నారు.

రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వెంకటస్వామి

ఫౌండేషన్ కోర్సుల మంజూరుపై హర్షం

సిరిసిల్ల, జనవరి 21: సిరిసిల్ల బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్-1, 2, 3, 4 ఫౌండేషన్ కోర్సుల ఉచిత శిక్షణకు అనుమతి రావడంతో డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆదివారం ఆయన బీసీ స్టడీ సర్కిల్ రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాద్‌లో తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఫౌండేషన్ కోర్సుల మంజూరుతో జిల్లాలోని నిరుద్యోగులకు శిక్షణ మరింత దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందిన పలువురు ఉద్యోగాలు సాధించారని డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వివరించారు.

ఫిషరీస్ సొసైటీ జిల్లా కన్వీనర్‌గా దేవయ్య

సిరిసిల్ల, జనవరి 21: తెలంగాణ ఫిషరీస్ సొసైటీ జిల్లా కన్వీనర్‌గా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లికి చెందిన గాడిచర్ల దేవయ్య, జిల్లా మహిళా కన్వీనర్‌గా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటకు చెందిన సుతారి బాలవ్వను రాష్ట్ర ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్ నియమించారు. ఈ మేరకు వారికి నియమాక పత్రాలు అందించారు. మత్స్యకారుల సంక్షేమానికి, మత్స్యరంగ సమగ్ర అభివృద్ధికి తెలంగాణ ఫిషరీస్ సొసైటీ కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా గాడిచర్ల దేవయ్య, సుతారి బాలవ్వకు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి అభినందనలు తెలిపారు. తమ నియామకానికి సహకరించిన పిట్టల రవీందర్‌కు దేవయ్య, బాలవ్వ ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

నియామక పత్రాలు అందుకుంటున్న దేవయ్య, బాలవ్వ

కనులపండువగా రాములోరి శోభాయాత్ర

పట్టణంలో సీతారాముల శోభాయాత్ర

వేములవాడ టౌన్, జనవరి 21: పట్టణంలో అయోధ్యరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య సీతారాముల వారి శోభాయాత్ర ఆదివారం కనులపండువగా జరిగింది. పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుంచి శోభాయాత్ర ప్రారంభమైంది. మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి మాట్లాడుతూ, 500ఏండ్ల పోరాట ఫలితం హిందువుల కల నెరవేరిందన్నారు. అయోధ్యలో రామమందిరం నిర్మాణం జరిగే అయోధ్యలో నేడు బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ జరగడం హిందూ బంధువులందరికీ ఒక గొప్ప పండుగ వంటిదన్నారు. రాములోరి ఆశీస్సులు, దీవెనలు మనందరిపై ఉండాలన్నారు. శోభాయాత్రలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, సంతోష్‌బాబు, కౌన్సిలర్లు అజయ్, అన్నారం ఉమారాణి, శ్రీనివాస్, బీఆర్ఎస్ నేతలు, సెస్ మాజీ డైరెక్టర్ రామతీర్థపు రాజు, కోఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్, మధు రాధాకిషన్, పుల్కం రాజు, అల్లాడి రమేశ్, మనోహర్, కిశోర్, మోటూరి మధు, సంజీవ్, గట్టు, విశాల్ పాల్గొన్నారు.

సీతారాముల వారికి పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, నాయకులు

ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న రెడ్డి సంఘం బాధ్యులు

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

బోయినపల్లి, జనవరి 21: తడగొండ గ్రామశాఖ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను ఆదివారం కలిశారు. రెడ్డి సంఘ భవనం మిగులు పనుల కోసం నిధులు కావాలని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ఇక్కడ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, గ్రామశాఖ రెడ్డి సంఘం సభ్యులు ఉన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న సర్పంచ్ శ్రీధర్

గంభీరావుపేట, జనవరి 21: మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు ఆదివారం పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఫిబ్రవరి 2వ తేదీతో పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగుస్తుండడంతో పారిశుధ్య కార్మికులు, వార్డు సభ్యులు, సిబ్బందిని సర్పంచ్ సన్మానించారు. పారిశుధ్య కార్మికుల సహకారంతోనే గంభీరావుపేటను స్వచ్ఛతలో ఆదర్శంగా తీర్చిదిద్దామని సర్పంచ్ తెలిపారు. ఇక్కడ ఉప సర్పంచ్ సింగారపు నాగరాజుగౌడ్, వైస్ ఎంపీపీ దోసల లత, వార్డు సభ్యులు రెడ్డిమల్ల రాజనర్సు, లక్కిరెడ్డి రాజిరెడ్డి, శ్రీమతి, దోసల ప్రతిభ, రాధ, సిబ్బంది ఉన్నారు.

శ్రీరాముడి రాగి నాణెం

సిరిసిల్ల టౌన్, జనవరి 21: జిల్లాకేంద్రానికి చెందిన కొత్వాల సాయి రాం 25 ఏండ్ల నుంచి నాణేలు, స్టాంపులు, అరుదైన వస్తువులు సేకరిస్తున్నాడు. గతేడాది శ్రీరాముడి చిత్రంతో కూడిన నాణేన్ని సేకరించాడు. అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠకు వేళైన సందర్భంలో తనవద్ద ఉన్న రాముడి బొమ్మతో కూడిన నాణేలాను చూపాడు.

తాను సేకరించిన రాగి నాణాన్ని చూపుతున్న సాయిరాం (ఇన్‌సెట్‌లో) శ్రీరాముడి బొమ్మతో కూడిన నాణేం

బుద్ధ విగ్రహ ప్రారంభోత్సవం

వేములవాడ రూరల్, జనవరి 21: వేములవాడ మండలం రుద్రవరంలో మాల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బుద్ధ విగ్రహాన్ని ఆదివారం ప్రారంభించారు. బుద్ధుడి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సర్పంచ్ ఊరడి రాంరెడ్డి సూచించారు. ఇక్కడ ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాల సంఘం అధ్యక్షుడు వంకాయల మహేశ్వర్, ఉపాధ్యక్షుడు వంకాయల కనకయ్య, ప్రధాన కార్యదర్శి రమేశ్, గౌరవాధ్యక్షులు వంకాయల లక్ష్మీరాజం, రాజశేఖర్, నాయకుడు గాలిపెల్లి స్వామి, తదితరులు ఉన్నారు.

బుద్ధ విగ్రహ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సర్పంచ్, తదితరులు